ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
చిత్తూరు
జిల్లా వార్తలు
శుక్రవారం 17 జనవరి 2025





పల్లెల నుంచి విచ్చేసిన గ్రామదేవతలు

కొండచుట్టు వైభవం



కొండచుట్టుకు హాజరైన జనసందోహం


నగరి,జనవరి 16 (ఆంధ్రజ్యోతి):ఏటా ముక్కనుమ పండుగరోజు నిర్వహించే కొండచుట్టు ఉత్సవం ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా జరిగింది.ఉత్సవాలకు కేంద్రమైన నగరి కొండచుట్టు మండపం వద్ద గురువారం ఉదయం నుంచే తిరునాళ్ల వాతావరణం నెలకొంది.మండపం పరిసర ప్రాంతాలలో తినుబండారాలు, బొమ్మలు, గాజులు, చెరకుగడలు, అలంకరణ వస్తువుల విక్రయాలు జోరుగా సాగాయి.సాయంత్రం నాలుగు గంటల నుంచి ప్రజలు కొండచుట్టు మండపం వద్దకు భారీగా తరలిరావడంతో కొండచుట్టుకు వెళ్లే మార్గంతో పాటు తిరుపతికి వెళ్లే రోడ్డుపై రద్దీ నెలకొంది.విద్యుద్దీపాలతో, బెలూన్లతో కొండచుట్టు మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.మండపం వద్ద గల వినాయకస్వామిని దర్శించుకోవడానికి జనం క్యూలైన్లలో బారులు తీరారు.ఆనవాయితీ ప్రకారం ఉత్సవాలకు విచ్చేసిన దేవతామూర్తులకు నగరి కరకంఠేశ్వరస్వామి స్వాగతం పలికారు.ట్రాక్టర్లలో అందమైనప్రభలతో అలంకారపూరితమై విచ్చేసిన 21 గ్రామ దేవతలు మండపం ఆవరణలోని మైదానానికి చేరగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.డీఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.మాజీమంత్రి ఆర్కే రోజా, మాజీ మున్సిపల్ చైర్మన్లు కేజే శాంతి, కేజే కుమార్ తదితరులు మొక్కులు తీర్చుకున్న వారిలో వున్నారు.

జల్లికట్టు జోరు

వెదురుకుప్పం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం మండలంలోని కురివికుప్పం, బ్రాహ్మణపల్లెల్లో గురువారం జల్లికట్టు యువతలో జోష్ నింపాయి. కోడెగిత్తల కొమ్ములకు వాటి యజమానులు దేవుళ్ల, నాయకుల ఫొటోలతో పాటు తమ ఫొటోలతో కూడిన పట్టీలను కట్టి అల్లి వైపు గిత్తలను వదిలారు. ఆ పట్టీలను దక్కించుకునేందుకు ఉత్సాహవంతులు అల్లిలో నిలబడి గిత్తలను నిలువరించారు.గిత్తల కిందపడినప్పటికీ లెక్కచేయకుండా పోరాడి పట్టీలను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పలువురికి స్వల్పగాయాలయ్యాయి. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్దఎత్తున జనం తరలివచ్చారు.



కురివికుప్పంలో దూసుకెళుతున్న గిత్తలు - బ్రాహ్మణపల్లెలో గిత్తలను నిలువరించే ప్రయత్నం



పులిగుండు తిరునాళ్లకు పోటెత్తిన భక్తులు

పార్వతీపరమేశ్వరుల ఊరేగింపు

పులిగుండు కిటకిట

పెనుమూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ముక్కనుమ రోజున పెనుమూరు మండలంలోని పులిగుండు వద్ద నిర్వహించిన తిరునాళ్లకు ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఉదయం శేష వాహనంపై పార్వతీపరమేశ్వరులు గిరిప్రదక్షిణగా కొత్తరోడ్డు, సీఎస్ అగ్రహారం మీదుగా కొండ చుట్టి పెనుమూరు శివాలయంలోని పార్వతీపరమేశ్వరులను ఆహ్వానించారు.భక్తులకు సౌకర్యాలను ఆలయ నిర్వాహకులు షణ్ముగం రెడ్డి ఏర్పాటు చేయగా విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాత్రి అన్నదానం, కోలాట భజనలు, పాటకచేరి నిర్వహించారు.సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐలు టీ.నరసింహులు, చిరంజీవి, రమేష్ బాబు, కె. వెంకటసుబ్బమ్మ తమ బందోబస్తును పర్యవేక్షించారు.

అర్ధంతరంగా ఆగిన పశువుల పండుగ

● రెండు గ్రామాల యువకుల మధ్య ఘర్షణ ఫలితం



జనసమూహం మధ్య దూసుకెళ్తున్న ఎద్దు

రామకుప్పం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం వీర్నమలలో గురువారం నిర్వహించిన పశువుల పండుగలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఎద్దుల కొమ్ములు గుచ్చుకుని ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. పోలీసులు అప్రమత్తమై పండుగను అర్ధంతరంగా ఆపివేశారు.వీర్నమలలో గురువారం నిర్వహించిన పశువుల పండుగను తిలకించేందుకు భారీఎత్తున జనం తరలివచ్చారు. తొలుత గ్రామదేవత ఆలయంలో పూజలు చేసి, పొంగళ్ళు సమర్పించి, దీపారాధనలు చేసి, గోవులకు పూజలు చేశారు. అనంతరం కుప్పం, పలమనేరు నియోజకవర్గాలతో పాటు తమిళనాడు సరిహద్దు గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో రైతులు తాము తీసుకువచ్చిన ఎద్దులను భారీ జనసమూహం మధ్య పరుగులు తీయించారు. మెరుపువేగంతో పరుగులు తీస్తున్న ఎద్దులను నిలువరించేందుకు యువకులు పోటీపడ్డారు. ఎద్దులను నిలువరించిన వారు విజయోత్సాహంతో నృత్యాలు చేశారు. మద్యం, గంజాయి మత్తులో ఉన్న కొందరు యువకులు వేగంగా పరుగులు తీస్తున్న ఎద్దులపైకి దూసుకెళ్ళారు. ఈ క్రమంలో పలువురికి స్వల్పగాయాలయ్యాయి. వీర్నమల పంచాయతీ కుళ్ళగానూరుకు చెందిన శీనప్పకు తీవ్రగాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు.



గాయపడ్డ శీనప్ప

అయితే ఎద్దులను ముందుగా బరిలో పరుగులు తీయించే విషయమై వీర్నమల, గుట్టూరుతాండాలకు చెందిన యువకుల మధ్య వాగ్వాదాలు జరిగి ఘర్షణకు దారితీసింది. ఎస్‌ఐ వెంకటమోహన్ అప్రమత్తమై పశువుల పండుగను ఆపేశారు. అయినప్పటికీ కొందరు పదేపదే ఘర్షణలకు దిగడంతో గ్రామీణ సీఐ మల్లేష్‌యాదవ్ అదనపు బలగాలతో అక్కడకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఒక సమయంలో పరిస్థితి చేయిదాటిపోతుందని భావించిన పోలీసులు గ్రామంలో దుకాణాలను కూడా మూయించారు. ఏటా అత్యంత వేగంగా లక్ష్యాన్ని చేరుకునే ఎద్దులను తమిళనాడు నుంచి వచ్చే వ్యక్తులు తమ ప్రాంతంలో జరిగే జల్లికట్టు కోసం లక్షలాది రూపాయలు పెట్టి కొనుగోలు చేసేవారు. పశువుల పండుగ ఆగిపోవడంతో వారంతా నిరుత్సాహంతో వెనుదిరిగారు.



పశువుల పండుగను చూసేందుకు వచ్చిన జనసందోహం

రేపు 26 కేంద్రాల్లో నవోదయ పరీక్షలు

చిత్తూరు సెంట్రల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లాలో శనివారం జరగనున్న నవోదయ పరీక్షలను పక్కాగా నిర్వహించాలని విద్యాశాఖ ఏడీ రంగస్వామి అన్నారు. ఆరో తరగతి ప్రవేశానికి నిర్వహించనున్న పరీక్షలపై గురువారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నవోదయ ప్రిన్సిపాల్ వేలాయుధం ఆధ్వర్యంలో చీఫ్ సూపరింటెండెంట్లు, సెంటర్ లెవల్ అబ్జర్వర్లకు పలు సూచనలు చేశారు. 26 కేంద్రాల్లో 5,058 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. శనివారం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఉదయం 10.30 గంటలకే పరీక్ష కేంద్రం చేరుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి అసిస్టెంట్ ఎగ్జామినర్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ మధు, మాస్టర్ ట్రైనీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఏడీ రంగస్వామి

హెల్మెట్ ధారణపై అవగాహన పెంచాలి: కలెక్టర్

చిత్తూరు సెంట్రల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): హెల్మెట్ ధారణపై జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఉప రవాణా కమిషనర్, పోలీసు అధికారులను కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల వాల్‌పోస్టర్, బ్యానర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వల్లే బలైపోతున్నారన్నారు. హెల్మెట్ ధారణపై మారథాన్, వాక్‌థాన్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ఇందులో ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. సమావేశంలో ఏఎస్పీ రాజశేఖర్ రాజు, డీటీసీ నిరంజన్‌రెడ్డి, డీఎంహెచ్‌వో సుధారాణి, డీసీహెచ్‌ఎస్ ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్ తదితరులు

కానిస్టేబుల్ అభ్యర్థులకు నేడు, రేపు దేహదారుఢ్య పరీక్షలు

చిత్తూరు అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 8, 9 తేదీల్లో వాయిదాపడ్డ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య, సామర్థ్య పరీక్షలను శుక్ర, శనివారాల్లో నిర్వహించనున్నారు. ఎస్పీ మణికంఠ పర్యవేక్షణలో సీసీ కెమెరాల నిఘాలో ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నారు. అలాగే అప్పీల్ చేయాలనుకునే అభ్యర్థులు ఈనెల 20వ తేదీన జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ మైదానానికి హాజరవ్వాలని ఎస్పీ సూచించారు. దళారులను నమ్మొద్దని, ఎవరైనా ఉద్యోగాలు తీసిస్తామని చెబితే, డయల్ 112కు లేదా 94409 00005 వాట్సాప్ నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

ఒంటరి ఏనుగు విధ్వంసకాండ



ఏనుగు కూల్చివేసిన తన ఇంటివద్ద చంద్రయ్య

పలమనేరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు మండలంలో ఒంటరి ఏనుగు బీభత్సం సృష్టించింది.బుధవారం రాత్రి ఇందిరానగర్ పొలిమేరల్లో నివాసముంటున్న చంద్రయ్య ఇంటి సమీపంలోకి వచ్చిన ఒంటరి ఏనుగు పెద్దగా ఘీంకారం చేసింది. దీంతో చంద్రయ్య కుటుంబసభ్యులతో కలిసి ఇంటినుంచి గ్రామం వైపు పరుగులు తీశారు. తర్వాత ఒంటరి ఏనుగు ఇంటిలో నిల్వవుంచిన వరిధాన్యాన్ని తినేందుకు ఇంటి గోడను,పైకప్పును ధ్వంసం చేసి కూల్చివేసింది. ధాన్యాన్ని తిన్నంతవరకు తిని చిందరవందర చేసింది.ఈలోపు చంద్రయ్య తన ఇంటిపైకి ఒంటరి ఏనుగు వచ్చిన విషయాన్ని గ్రామస్థులకు, ఎలిఫెంట్ ట్రాకర్‌కు సమాచారం అందించాడు. దీంతో వారంతా కలిసి బిగ్గరగా కేకలు వేస్తూ ఒంటరి ఏనుగును అటవీ ప్రాంతంలోకి తరిమేందుకు విశ్వప్రయత్నం చేశారు.ఏనుగు ఏమాత్రం లెక్క చేయకుండా చంద్రయ్య ఇంటి సమీపంలోని చంద్రవేణమ్మకు చెందిన తోటలోకి ప్రవేశించి మామిడి చెట్ల కొమ్మలను విరిచేసింది. తెల్లవారుతుండగా గ్రామస్థులు పెద్దసంఖ్యలో గుమిగూడి కేకలు పెడుతుండడంతో అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయింది.అటవీశాఖ అధికారులు గురువారం ఉదయం ఒంటరి ఏనుగు ధ్వంసం చేసిన ఇంటిని, తినేసిన వరిధాన్యాన్ని, చంద్రవేణమ్మ మామిడి తోపును పరిశీలించారు.బాధితుల నుంచి వివరాలు సేకరించారు. జరిగిన నష్టానికి పరిహారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు.రాత్రివేళల్లో ఒంటరిగా ఇళ్లవద్ద ఎవరూ నిద్రించవద్దని రైతులకు సూచించారు.



ఏనుగు విరిచేసిన మామిడి కొమ్మ

వరసిద్ధుడికి చందనాలంకారం





ఐరాల(కాణిపాకం), జనవరి 16 (ఆంధ్రజ్యోతి): స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామికి గురువారం చందనాలంకారం చేశారు. కనుమ ముగిసిన మరసటి రోజున కాణిపాకానికి చెందిన సల్లా శివశంకరన్ ఉభయదారులుగా వ్యవహరించి ఈ అలంకారం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఉదయం మూల విరాట్‌కు ఉభయదారుల ఆధ్వర్యంలో అభిషేకం చేశాక స్వామిని శుద్ధమైన చందనంతో అలంకరించారు. రాత్రి ఆలయ అలంకార వేదిక వద్ద సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధుడి ఉత్సవర్లకు ఊంజల్ సేవను నేత్రపర్వంగా నిర్వహించారు. వరసిద్ధి వినాయక స్వామి ఆలయ హుండీని ఈనెల 20వ తేదీన లెక్కించనున్నట్లు ఈవో పెంచలకిషోర్ గురువారం తెలిపారు. ఆలయ ఆస్థాన మండపంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, ఆ రోజున సిబ్బంది ఎవ్వరూ సెలవు పెట్టకూడదని సూచించారు.

ధ్వజస్తంభానికి పుష్పాలంకరణ - సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధుడి ఉత్సవర్లకు హారతి

ముక్కంటి అంతరాలయ దర్శన టికెట్ రూ.500

- నేటి నుంచి అమలు కానున్న కొత్త విధానం
- దళారులకు అడ్డుకట్ట వేసేందుకు సన్నాహాలు

శ్రీకాళహస్తి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో అంతరాలయ దర్శనం కోసం రూ.500 టిక్కెట్టును అధికారులు ప్రవేశపెట్టారు. దళారులను అరికట్టేందుకు శుక్రవారం నుంచి అధికారులు సరికొత్త విధానానికి శ్రీకారం పలకనున్నారు. దోష నివారణ క్షేత్రంగా ఆలయం ప్రసిద్ధి చెందడంతో రాహుకేతు పూజలు జరిపించుకునేందుకు.. జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుడిని దర్శించుకునేందుకు విదేశాల నుంచీ భక్తులు విచ్చేస్తున్నారు. క్షేత్రంలో స్వామి అమ్మవార్ల గర్భాలయాలు వేర్వేరుగా ఉంటాయి. అంతరాలయంలోకి వెళ్లి మూలమూర్తులను దగ్గరగా దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతుంటారు. అంతరాలయ దర్శనం కోసం ఇప్పటి వరకు ప్రత్యేక టిక్కెట్టును కేటాయించలేదు. ప్రముఖులు, రాజకీయ నేతలు, సిఫార్సులపై వచ్చేవారు మాత్రమే అంతరాలయ దర్శనం పొందేవారు. ప్రముఖుల ముసుగులో కొందరు దళారులు భక్తులకు అంతరాలయ దర్శనాలు చేయిస్తూ అక్రమ సంపాదనకు మరిగారు.వైసీపీ పాలనలో అయితే ఈ దర్శనం దందాగా సాగింది.ఈ దర్శనానికి టిక్కెట్లు అందుబాటులో లేకపోవడంతో చాలామంది భక్తులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇలా రోజూ వెయ్యి నుంచి రెండువేల మంది అంతరాలయ దర్శనాలు చేసుకునేవారు.ఇటీవల ఈవో బాపిరెడ్డి దళారులను అరికట్టేందుకు అధికారులతో కలిసి పలుమార్లు కసరత్తు చేశారు. భక్తులతో నేరుగా మాట్లాడారు. ముఖ్యంగా అంతరాలయ దర్శనం కోసమే దళారులను భక్తులు ఆశ్రయిస్తున్నట్లు తేలింది. దీంతో అంతరాలయ దర్శన టిక్కెట్టుపై దేవదాయశాఖకు ప్రతిపాదనలు పంపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రూ.500 అంతరాలయ దర్శన టిక్కెట్టును ప్రారంభించేలా చర్యలుచేపట్టారు. మూడు కౌంటర్లలో శుక్రవారం నుంచి భక్తులు ఆధార్‌కార్డు చూపి అంతరాలయ దర్శనం టిక్కెట్టు కొనుగోలు చేయవచ్చు. ఈ టిక్కెట్లు కౌంటర్ నుంచి దళారుల చేతికి దారి మళ్లకుండా ఆధార్‌లింక్‌ను అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. దీంతో శుక్రవారం నుంచి భక్తులు దళారుల అవసరం లేకుండా సులభంగా దగ్గర నుంచి స్వామి అమ్మవార్లను దర్శించుకోనున్నారు.

పక్షుల కిలకిలలే పులికాట్ భాష!

కథనం: దొరవారిసత్రం, ఆంధ్రజ్యోతి

మంచు కురిసేవేళ పక్షుల కిలకిలారావాలతో పులికాట్ కొత్త అందాలు సంతరించుకుంది. బాల భానుడి లేలేత కిరణాలతో సంగమించి పుత్తడి పులికాట్‌లా సాక్షాత్కరిస్తోంది. కదిలే పడవలు.. వలలు విసిరే జాలర్లు.. బిలబిలమంటూ వాలే వలస పక్షులు.. సుందర మనోహర దృశ్యం ఆవిష్కృతమవుతోంది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నుంచి శ్రీహరికోటకు వెళ్లే దారికి ఇరువైపులా పక్షులు సందడి చేస్తుంటాయి. తడ సమీపంలోని బీములవారిపాళెం నుంచి ఇరకం దీవి వైపునకు పడవలో వెళ్తే ఆ అనుభూతి మరోలా ఉంటుంది. ఫ్లెమింగో పండుగకు జిల్లా సిద్ధమవుతున్న వేళ పులికాట్ సందర్శన పర్యాటకులకు ఈ ఏడాది అద్భుత ఆనందాన్ని ఇస్తుంది. పర్యాటకులకు స్వాగతం పలుకుతూ పులికాట్ అందాలను ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ ఇలా వడ్డిస్తున్నారు...






పులికాట్‌లో దొరికే అరుదైన ముక్కోలాసు చేపలు


పెలికాన్స్ (గూడబాతులు)


రెడ్ క్రెస్టెడ్ పోచ్ (ఎర్ర తల చిలువ)


కామన్ కూట్ (నామాల కోడి)



ఇదీ ఈ ఏడాది పక్షుల లెక్క..

చెన్నై నుంచి వచ్చిన నిపుణులు పక్షుల పోటీడిని గమనిస్తూ లెక్కలు కడుతున్నారు. శక్తిమంతమైన బైనాకులర్లు, వీడియో కెమెరాలతో వీరు పక్షులను లెక్కకడుతున్నారు. వీరి అంచనా ప్రకారం ఈ ఏడాది ఇప్పటిదాకా పులికాట్‌ను ఆశ్రయించిన వలస పక్షుల వివరాలు ఇవీ...

పక్షి పేరు	వాటి సంఖ్య
గ్రేటర్ ఫ్లేమింగో(రాజహంస)	27,153
గ్రే పెలికాన్ (గూడబాతు)	425
పెయింటెడ్‌స్టార్క్(ఎర్రకాళ్ళ కొంగ)	2616
లిటిల్ ఈగ్రేట్స్(చిన్న తెల్లకొంగ)	7962
లిటిల్ కార్మోరెంట్స్(చిన్న నీటికాకులు)	9862
లార్జ్‌కార్మోరెంట్స్(పెద్ద నీటికాకులు)	211
లార్జ్‌ఈగ్రేట్స్(తెల్ల కొంగ)	1929
గ్రేహెరాన్(నారాయణపక్షి)	280
పాండ్ హెరాన్(గుడ్డి కొంగ)	595
నైట్‌హెరాన్(చింత వాఖి)	347
ప్రొపెల్ హెరాన్(ఎర్రనారాయణపక్షి)	16
కర్లెవ్(ఉల్లంకి పిట్ట)	44
గ్లోస్‌సి ఐబీస్(తాటి కంకణం)	4323
కాటిల్ ఈగ్రేట్(పశువుల కొంగ)	6589
ఇండియన్ మూర్హెన్(తెల్లబొర్ర నీటి కోడి)	988
యురేషియన్ కూట్(నామాల కోడి)	4487
కామన్ కింగ్ ఫిషర్(చిన్న నీల బుచ్చిగాడు)	176
పర్పల్ స్విమ్‌ఫెన్(సుల్తాన్ పక్షి)	637
డాబ్ చిక్(బుడ్డకోడి)	1086
సీగల్స్(సముద్రపు గౌరుకాకి)	893
రెడ్ వాటిల్ లాప్వింగ్(ఎర్ర తీతువు పిట్ట)	86
వైట్ బ్రెఆస్టెడ్ కింగ్ ఫిషర్(తెల్లచుక్కల నీల బుచ్చిగాడు)	41
స్పాట్ బిల్ డక్(చుక్కమూతిబాతు)	211
బ్లాక్ వింగ్డ్ స్టిల్(నల్ల రెక్కల ఉల్లంకి)	2482
పైడ్ కింగ్ ఫిషర్(నీళ్ళ బుచ్చిగాడు)	28
26. గ్రాబ్ ప్లోవర్(వాడర్ పక్షి)	196
కామన్ టర్న్(రివ్వు పిట్ట)	211
కాస్పియన్ టర్న్(సముద్రపు కాకి)	373
రివర్ టర్న్(రామదాసు)	440
వింబ్రెల్ (పెద్ద ఉల్లంకి)	13
ఓపన్ బిల్ స్టార్క్(నత్తగుల్ల కొంగలు)	8165
వైట్ ఐ బీస్(తెల్లకంకణాయి)	5556
మార్ష్ హారియర్(చిత్త నేల గద్ద)	03
ఫాసియానాస్ టెల్డ్ జాకనా(నెమలి తోక కొంగ)	720
లెసర్ విజిలింగ్ డక్(సన్న ఈల చిలువ)	200
రింగ్ ప్లోవర్ (పెద్ద బైతు ఉల్లంకి)	353
బ్లాక్ టైల్డ్ గాడ్విట్(తొండు ఉల్లంకి)	353
ప్లామ్ స్విఫ్ట్(చటక పక్షి)	114
ఫ్లై క్యాచర్స్ (పిగిలి పిట్ట)	96
బ్లాక్ డ్రోంగో (పసల పోలిగాడ్డు)	62
గ్రీన్ బీ ఈటర్స్(చిన్న పస్పిలికి)	289
పిన్టెల్ (సూదితోక బాతు)	2450
కెంటిష్ ప్లోవర్(చిన్న బైతు ఉల్లంకి)	98
కామన్ రెడ్డాంక్(ఎర్రకాళ్ళ ఉల్లంకి)	129
కామన్ గ్రీన్డాంక్(పచ్చకాళ్ళ ఉల్లంకి)	268
గ్రీన్ శాండ్ పైపర్(నల్ల ఉల్లంకి)	342
సూపన్‌బిల్(తెడ్డు మూతి కొంగ)	122
డార్టర్(పాము మెడ బాతు)	08
మొత్తం	117216



రేపటినుంచే పక్షుల పండుగ

- సూళ్లూరుపేట కేంద్రంగా ప్రారంభ, ముగింపు వేడుకలు
- తిరుపతి, నెల్లూరుల నుంచీ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

తిరుపతి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట కేంద్రంగా శనివారం నుంచి పక్షుల పండుగ జరగనుంది. వైసీపీ హయాంలో నాలుగేళ్ల పాటు ఈ వేడుకను ఆపేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. మూడు రోజుల పాట జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌ను శనివారం ఉదయం సూళ్ళూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్ ప్రారంభించనున్నారని కలెక్టరు వెంకటేశ్వర్ వెల్లడించారు. ఈ ఏర్పాట్ల గురించి గురువారం మధ్యాహ్నం జేసీ శుభమ్ బన్సాల్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, టూరిజం శాఖ రీజనల్ డైరెక్టర్ రమణమూర్తి తదితరులతో కలిసి కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.3 కోట్లు విడుదల చేసిందని, నిధుల కొరత లేదని స్పష్టం చేశారు.

ఐదు చోట్ల ఉత్సవాలు

సూళ్లూరుపేట, నేలపట్టు, అటకానితిప్ప, బీవీపాలెం, శ్రీసిటీలలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహిస్తారు. పక్షుల అభయారణ్యమైన నేలపట్టు, అటకానితిప్ప ప్రాంతాల్లో అధిక సంఖ్యలో పెలికాన్ కొంగలను మరో ఏడెనిమిది జాతుల విదేశీ పక్షులను వీక్షించొచ్చు. ఇప్పుడు పెలికాన్ కొంగలు గూళ్లు ఏర్పాటు చేసుకునే సమయం కూడా. దీనికోసం ఈ రెండు ప్రాంతాల్లో వ్యూ పాయింట్లు ఏర్పాటు చేసి బైనాక్యులర్స్‌ను అందుబాటులో ఉంచనున్నారు. నేలపట్టులో అదనంగా స్నేక్ షో ఉంటుంది. అటవీశాఖ నుంచీ 50 మంది గైడ్లను నియమించారు. బీవీపాలెం పడవల రేవులో పర్యాటకులు పులికాట్ సరస్సులో షికారు చేయడానికి 35 పడవలు సిద్ధం చేశారు. ప్రతి బోటులోనూ లైఫ్ జాకెట్లు, ఇద్దరు చొప్పున గజ ఈతగాళ్లు ఉంటారు. ఈ ఐదు చోట్లా వైద్య శిబిరాలు, హెల్ప్ సెంటర్లు, భారీ బందోబస్తు, సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. తిరుపతి, నెల్లూరు జిల్లాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. తిరుపతి నుంచీ పర్యాటక శాఖ ప్యాకేజీ టూర్లు నిర్వహిస్తోంది. వసతికి సూళ్లూరుపేట, తడ, నాయుడుపేట, శ్రీసిటీ ప్రాంతాల్లో హోటళ్లు అందుబాటులో ఉన్నాయి.



వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

శోభాయాత్ర

తొలిరోజు చెంగాలమ్మ ఆలయం నుంచీ సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీ వరకు శోభాయాత్ర నిర్వహిస్తారు. ఉత్సవాల ప్రారంభ, ముగింపు కార్యక్రమాలతో పాటు మూడు రోజులూ క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ పోటీలు కాలేజీ ఆవరణలో నిర్వహిస్తారు. వివిధ కళలు, హస్తకళలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేస్తారు. శ్రీసిటీ సెజ్‌లో మూడు రోజుల పాటు పులికాట్ పర్యావరణంపై వర్క్‌షాప్ నిర్వహిస్తోంది. రాష్ట్ర నలువైపుల నుంచీ వివిధ కళలు, హస్త కళల ప్రదర్శనతో పాటు స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, క్రీడలు, వంటలు తదితరాలను ప్రోత్సహించడంపై అధికారులు దృష్టి సారించారు. స్థానికంగా ఆయా రంగాలకు చెందిన వారి ప్రతిభా పాటవాలను వెలుగులోకి తెచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా షార్ ఎగ్జిబిషన్

ఈసారి ఫ్లెమింగో ఫెస్టివల్‌లో షార్ ప్రధాన భాగస్వామి కానుంది. ప్రయోగించిన రాకెట్ నమూనాలతో పాటు అరుదైన యంత్రాలు, పరికరాలను విద్యార్థుల కోసం ప్రదర్శించనుంది.

6-7 లక్షల మంది వస్తారని అంచనా

చివరిసారి 2020 జనవరిలో జరిగిన ఫ్లెమింగో ఫెస్టివల్‌ను మూడు రోజుల్లో ఐదు లక్షల మంది వీక్షించారు. నాలుగేళ్ల విరామం తర్వాత జరిగే ఈ ఉత్సవాలకు ఆరు నుంచీ ఏడు లక్షల మంది హాజరవుతారని అధికారుల అంచనా. దీనికనుగుణంగా తాగునీరు, టాయిలెట్ల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ చేపడుతున్నారు.

ఐదు కేంద్రాలకూ ఇన్‌చార్జులు వీరే

నేలపట్టు- గూడూరు సబ్ కలెక్టర్, అటకానితిప్ప- డీఆర్‌డీఏ పీడీ, శ్రీసిటీ- స్టేట్ సిల్వికల్చరిస్టు, బీవీపాలెం- మత్స్యశాఖ డీడీ, సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీ- డ్వామా పీడీ. ఓవరాల్ ఇన్‌చార్జిగా జేసీ శుభం బన్సాల్ ఉంటారు. ఫ్లెమింగో ఫెస్టివల్ కమిటీకి కలెక్టర్ చైర్మన్, ఎస్పీ, అటవీ శాఖ కన్సర్వేటర్ సెల్వం కో చైర్మన్లుగా వ్యవహరిస్తారు.

ఫ్లెమింగో ఫెస్టివల్ లోగో, వెబ్‌సైట్ల ఆవిష్కరణ

ఫ్లెమింగో ఫెస్టివల్ లోగోను, వెబ్‌సైట్‌ను కలెక్టర్ వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ వెబ్‌సైట్ శాశ్వతంగా ఉంటుందన్నారు. నేలపట్టు, అటకానితిప్ప, పులికాట్ సరస్సుల పర్యావరణానికి సంబంధించి ఆసక్తి వున్నవారు ఈ వెబ్‌సైట్‌ను సందర్శించి వివరాలు తెలుసుకునే వీలు కల్పించామన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు, పర్యావరణంపై పనిచేసే సంస్థలతో పాటు ఆట విడుపుగా ప్రతి కుటుంబం సందర్శించాలని కోరారు.

రేపు వేమన పద్య పోటీలు

పలమనేరు, జనవరి16(ఆంధ్రజ్యోతి) : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈనెల 18 వతేది విద్యార్థులకు వేమన పద్యపోటీలు నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షులు పి. తులసినాథంనాయుడు తెలిపారు. శనివారం ఉదయం 10గంటలకు పలమనేరు సమీపంలోని కళామందిరంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 100కు పైగా వేమన పద్యాలు వల్లె వేసిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

ఉప వర్గీకరణపై విచారణకు 21న ఏకసభ్య కమిషన్ చిత్తూరు రాక

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 16 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్ కులాల్లోని ఉప వర్గీకరణపై విచారణ జరపడానికి నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా(విశ్రాంత ఐఏఎస్) నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఈ నెల 21వ తేదీన చిత్తూరుకు రానుందని కలెక్టర్ వెంకటేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఎస్సీ కుల సంఘ నాయకులు, ప్రజలతో సమావేశమై వారి అభిప్రాయాలను, అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు. తిరుపతి జిల్లాకు సంబంధించిన వారు కూడా అక్కడే వినతిపత్రాలు, అర్జీలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.

జర్మన్ నర్సింగ్ లాంగ్వేజ్‌పై ఉచిత శిక్షణ

తిరుపతి(వైద్యం), జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ చేసిన నిరుద్యోగ యువతకు జర్మనీ దేశంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అవసరమైన జర్మన్ నర్సింగ్ లాంగ్వేజ్‌పై ఉచిత శిక్షణ తరగతులను గురువారం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం తిరుపతిలో ప్రారంభించారు.నర్సింగ్ పూర్తి చేసిన నిరుద్యోగులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి జర్మనీ భాషపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసిన 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు 9988853335కు సంప్రదించాలని కోరారు.

బహిరంగ ప్రదేశాల్లో సిలిండర్లు డంప్ చేస్తే సీజ్

ఏజెన్సీలపైనా చర్యలు : డీఎస్వో హెచ్చరిక

చిత్తూరు సెంట్రల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వంట గ్యాస్ సిలిండర్లను బహిరంగ ప్రదేశాల్లో డంప్ చేస్తే సీజ్ చేస్తామని డీఎస్వో శంకరన్ హెచ్చరించారు. స్థానిక గంగనపల్లెలోని క్యాంఫర్డ్ స్కూల్ సమీపంలో గురువారం ఇండేన్ గ్యాస్ సిలిండర్ల డంప్‌పై ఆయన స్పందిచారు. నివాసాల మధ్యలోని ఖాళీ ప్రదేశాల్లో సిలిండర్లు డంప్ చేసినప్పుడు ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. ఇలా డంప్ చేస్తే సిలిండర్లను సీజ్ చేయడంతోపాటు సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. కాగా రేషన్ జనవరి నెల కోటా పంపిణీ శుక్రవారంతో పూర్తవుతుందని డీఎస్వో తెలిపారు.


గంగనపల్లెలో డంప్ చేసిన వంట గ్యాసు సిలిండర్లు

కుష్ఠు నిర్మూలనపై 20నుంచి సర్వే

చిత్తూరు సెంట్రల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుంచి ఫిబ్రవరి రెండో తేదీవరకు ఇంటింటి సర్వే జరుగుతుందని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సర్వేకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, బ్యానర్లను ఆవిష్కరించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అనంతరం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఏఎన్ఎంలు నిర్వహించే రిజిస్టర్లను తనిఖీ చేసి.. ర్యాండమ్‌గా పిల్లల తల్లిదండ్రులతో వ్యాక్సినేషన్ విషయమై మాట్లాడి నిర్ధారించుకోవాలని ఆదేశించారు.




టెంకాయతోపులో ఆర్యవైశ్యుల సందడి - మహిళలకు ఆటల పోటీలు-చిల్డ్రన్స్ పార్కులో ఆటపాటలు

సందడిగా గోటు ఉత్సవాలు

చిత్తూరు కల్చరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగరంలో పలు ప్రాంతాల్లో గోటు (వనభోజన) ఉత్సవాలు గురువారం సందడిగా జరిగాయి. సంక్రాంతి పండుగ తర్వాత ఈ ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ. గంగినేని చెరువు రిజర్వు ఫారెస్ట్ బీవీ రెడ్డి చిల్డ్రన్స్ పార్కుకు జనం తరలివచ్చి అక్కడే వంటావార్పు చేసి, సహపంక్తి భోజనాలు చేశారు. చిన్నాపెద్దా తేడా లేకుండా ఆటపాటలతో సందడి చేశారు. అలాగే కట్టమంచి సాంబయ్య కండ్రిగ రోడ్ మయూరి మైదా పిండి ఫ్యాక్టరీ సమీపంలోని టెంకాయ తోటలో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, మహిళలు గోటు ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించి, సహపంక్తి భోజనాలు చేశారు. అలాగే ప్రశాంత్ నగర్ కాలనీ, మురకంబట్టు హైస్కూల్, మంగసముద్రం హౌసింగ్ కాలనీ, ఎస్టేట్, ఇరువారు నీవానది, ఎన్టీఆర్ జలాశయం తదితర ప్రాంతాల్లోనూ గోటు ఉత్సవం జరిగింది.


చిల్డ్రన్స్ పార్కులో ఆటలతో సందడి చేస్తున్న చిన్నారులు


చిల్డ్రన్స్ పార్కులో వంటావార్పు

సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తోనే అధిక ప్రమాదాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంవీఐ సుప్రియ

పుంగనూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడటంతోనే తరచూ అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పుంగనూరు ఎంవీఐ సుప్రియ సూచించారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏకాగ్రహతో వాహనాలు నడపడంతో ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లోని కండక్టర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో డిపో మేనేజర్ సుధాకరయ్య, ఆర్టీసీ అధికారులు సంధ్య, మురళీ, సుధాకర్, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల అర్జీలను పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఓబుల్‌రాజు

పలమనేరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఓబుల్‌రాజు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. పలమనేరులో గురువారం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ కార్యదర్శి ఓబుల్‌రాజు మాట్లాడుతూ నెలరోజుల పాటు ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లాలో భూసమస్యలు తీవ్రంగా ఉన్నాయని.. రీసర్వే పేరుతో గత ప్రభుత్వం భూ యజమానులకు కంటిపై కునుకు లేకుండా చేసిందని.. ఇప్పుడు అదే పరిస్థితిని ఈ ప్రభుత్వం తీసుకురావడం సరికాదన్నారు. అనంతరం జిల్లా కార్యక్రమాల వివరాలను కమిటీ సభ్యులకు వివరించారు. సమావేశంలో వి.కోట, శాంతిపురం, రామకుప్పం, గంగవరం, పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి మండలాల నాయకులు బాలు, ఎల్.వెంకటేష్, జి.సుధాకర్, పాకాల సుబ్రహ్మణ్యం, ఈశ్వర్, కృష్ణారెడ్డి, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోకులం షెడ్లు రైతులకు వరం


గోకులం షెడ్‌ను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

సోమల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గోకులాల షెడ్లు రైతులకు వరమని సోమల పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. గురువారం సోమలలో రైతు వరదం సాంబయ్య నిర్మించిన గోకుల షెడ్‌ను ఆయన టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అర్హులైన పాడిరైతులకు గోకులాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ పశువులను సురక్షితంగా సంరక్షించుకోవడానికి పొలాల వద్ద షెడ్లు నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి చందనప్రియ, ఏపీవో దినకర్ బాబు, జేఈ రెడ్డెప్ప, టీడీపీ నాయకులు పీఎం. మల్లికార్జున, పీవీ. శివశంకర్, మహేంద్రబాబు, చాణుక్య పలువురు రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పంపిణీ


రాజమ్మకు సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న టీడీపీ నేతలు

కుప్పం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కుప్పం పట్టణం కొత్తపేటకు చెందిన రాజమ్మ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై కోలుకున్నారు. ఆమె సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోవడంతో ప్రభుత్వం రూ.8.80 లక్షలు ఆర్థికసాయం మంజూరు చేసింది. గురువారం టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, కమిటీ సభ్యుడు కన్నన్‌లు సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి


మృతుడు షౌకత్‌బాషా (ఫైల్‌ఫోటో)

కల్లూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం కల్లూరు పట్టణంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... కల్లూరు పట్టణం పీలేరు రోడ్డులో కాపురం ఉంటున్న షౌకత్‌బాషా (60) బుధవారం రాత్రి బస్టాండు నుంచి తన ఇంటికి జాతీయ రహదారిపై వెళుతుండగా పీలేరు నుంచి చిత్తూరుకి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతిచెందడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భూములకు పాసుపుస్తకాలు మంజూరు చేయాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

చౌడేపల్లె, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తమ భూములకు పాసుపుస్తకాలతో పాటు ఆన్‌లైన్ చేసి 1-బిలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ హనుమంతుకు శెట్టిపేట, మేకలచిన్నేపల్లె గ్రామస్తులు గురువారం వినతిపత్రం అందించారు. శెట్టిపేట, మేకలచిన్నేపల్లె గ్రామాల్లో 1977లో ఎస్సీ ఎస్టీలకు భూములను కేటాయించారని.. అయితే ఆన్‌లైన్ చేయలేదని.. పాసుపుస్తకాలు మంజూరు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

దళిత వృద్ధురాలిపై దాడి


చికిత్స పొందుతున్న చిన్నమ్మ

పుంగనూరు రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): దళిత మహిళపై దాడి చేసిన సంఘటన గురువారం పుంగనూరు మండలంలో జరిగింది. బాధితురాలి కథనం మేరకు... పుంగనూరు మండలం వనమలదిన్నె పంచాయతీ అప్పిగానిపల్లెకి చెందిన పి.రామకృష్ణ భార్య చిన్నమ్మ(65) వ్యవసాయ పొలంలోకి మేకనజామునపల్లెకు చెందిన రాజానాయుడు పశువులు వెళ్లడంతో కేకలు వేసింది. తననే దూషిస్తావా అంటూ ఆగ్రహించిన నాగరాజనాయుడు(రాజానాయుడు) కులం పేరుతో దూషించి కర్రతో కొట్టడంతో ఆమె స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యులు ఆమెను పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి


వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏడీఏ శివకుమార్‌రాజు

పుంగనూరు రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సేంద్రియ ఎరువులతోనే ఆరోగ్యకర మంచి దిగుబడులు సాధించవచ్చని పుంగనూరు వ్యవసాయశాఖ ఏడీఏ శివకుమార్‌రాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కుమ్మరనత్తం పంచాయతీ కపాడమిట్టపల్లె సమీపంలో డ్రిప్‌తో వేసిన వేరుశనగ పంటను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకంతో భూములు దెబ్బతింటాయని రైతులకు అవగాహన కల్పించారు. పంటలకు పురుగు, తెగళ్లు సోకకుండా జాగ్రత్తలు సూచించారు. ఆయన వెంట ఏవో రాజేశ్, టెక్నికల్ అధికారి ఫయాజ్, మమత, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి టీడీపీ ఆర్థిక సాయం


వెంకటాచారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న టీడీపీ నేతలు

రామకుప్పం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఉస్సిగానిపల్లె పంచాయతీ ఆనిగానూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వెంకటాచారి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, మాజీ సర్పంచులు రామ్మూర్తి, మహాదేవశంకర్ స్థానిక నేతలతో కలిసి వెంకటాచారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం పార్టీ తరపున రూ.10 వేలు ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ పంచాయతీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నేతలు మహేంద్రనాయుడు, మణేష్, షణ్ముగం, వెంకట్రామయ్య గౌడు, బీరప్ప, మంజు, ప్రభాకర్, మునేగౌడు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు


సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న కమిషనర్ మధుసూదన్‌రెడ్డి

పుంగనూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వార్డు సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంటికి పంపుతానని పుంగనూరు మున్సిపల్ కమిషనర్ కె.మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం పట్టణంలోని పలు వార్డు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాలకు వివిధ పనులపై వచ్చిన ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు


గాయపడిన బాలు, మురళీ, భార్గవ్

పుంగనూరు రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు - మదనపల్లె మార్గంలోని ఈడిగపల్లె సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడటంలో గురువారం ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలిలా.. పలమనేరు డ్రైవర్స్ కాలనీకి చెందిన బాలు(20), మురళీ(21) గంగవరానికి చెందిన భార్గవ్(21)లు కలిసి ద్విచక్రవాహనంలో హార్సిలీహిల్స్‌కు వెళుతుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి పడ్డారు. ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. 108 వాహనంలో వీరిని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పుంగనూరు సీఐ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాల చోరీపై కేసు

చిత్తూరు అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నగరంలో మూడు ద్విచక్ర వాహనాల చోరీపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. కొంగారెడ్డిపల్లె, హైరోడ్డు, కట్టమంచి ప్రాంతాల్లో పార్కింగ్ చేసి ఉంచిన ద్విచక్ర వాహనాలు కనిపించడం లేదంటూ బాధితులు ఫిర్యాదు చేశారు. మొత్తం మూడు ద్విచక్ర వాహనాలు చోరీ జరిగినట్లు కేసు నమోదు చేయగా, ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

వైభవంగా సప్పరాల ఉత్సవం

చిత్తూరు కల్చరల్, జనవరి (ఆంధ్రజ్యోతి): గిరింపేట గొడుగుమూరులో గురువారం సాయంత్రం సప్పరాల ఉత్సవాన్ని స్థానికులు వైభవంగా నిర్వహించారు. కాటమరాజు ఆలయం వద్దకు సప్పరాలు తీసుకెళ్లి, స్వామి వారికి పొంగళ్లు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం చిట్లాకుప్పను ఏర్పాటు చేసి, సప్పరాలను ఆహుతి చేశారు. అనంతరం ఆలయం వద్ద సహపంక్తి భోజనాలు చేశారు.

ఘనంగా కొండచుట్టు ఉత్సవం


శ్రీరామాపురం నుంచి కొండచుట్టుకు కృష్ణుడు ఊరేగింపు

నింద్ర, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): శ్రీరామపురం, కచ్చరవేడు వద్ద కొండచుట్టు ఉత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామపురం, పట్టెడ వద్ద జరిగిన ఉత్సవానికి శ్రీరామపురం, వేదాంతపురం సదాశివపురం, కొప్పేడు, గ్రామాలకు చెందిన దేవతమూర్తులు విచ్చేయడం ఆనవాయితీ. కచ్చరవేడులో వీఆర్ పాలెం, చవరంబాకం, కచ్చరవేడు, మాధవరం, చిన్నఆలపాకం, ఓరూరు గ్రామాలకు చెందిన దేవతామూర్తులు కొండచుట్టుకు విచ్చేయడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సవరంవారిపల్లెకు దాహం..!



- తాగునీటికి గ్రామస్తుల కష్టాలు
- చెరువులోని బోరు పైపు లీకేజీ
- కలుషిత నీటితో వ్యాధుల బారిన ప్రజలు
- ప్రత్యామ్నాయ చర్యలు అంతంతమాత్రం


వ్యవసాయ బావుల నుంచి నీటిని మోసుకొస్తున్న యువతి

సోమల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నఉప్పరపల్లె పంచాయతీ సవరంవారిపల్లెలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. గత కొద్ది రోజులుగా రైతుల పొలాల వద్దకు వెళ్లి తాగునీటిని తెచ్చుకుంటున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. తాగునీటి సౌకర్యం కోసం సిద్దేగాని చెరువులో ప్రభుత్వ బోరును వేశారు. ప్రస్తుతం చెరువు పూర్తిగా నీటితో నిండింది. బోరు వద్ద పైపు లీకేజీతో చెరువు నీటితో కలుషితమై గ్రామానికి సరఫరా కావడంతో పలువురు వ్యాధుల బారిన పడ్డారు. దీంతో గత కొద్ది రోజులుగా కలుషితం కావడం గ్రామస్తులు గుర్తించారు. అప్పటి నుంచి గ్రామానికి బోరు నీరు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో గ్రామస్తులు ప్రైవేటు వ్యక్తుల బోర్లు, వ్యవసాయ బోర్లను ఆశ్రయించి తాగునీరు తెచ్చుకుంటున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి ప్రైవేటు ట్యాంకరుతో పంపిణీకి చర్యలు తీసుకున్నా అంతంతమాత్రంగా మారింది. ట్యాంకరు ద్వారా నీటి సరఫరా లేకపోవడంతో వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి తాగునీటి సమస్యపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఓం ప్రకాశ్‌ను వివరణ కోరగా తాగునీటి సరఫరాకు ప్రత్యేక ట్యాంకర్ ఏర్పాటు చేశామని.. ట్యాంకర్ యజమాని సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో సమస్య ఏర్పడిందని.. వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పల్లెపల్లెనా పశువుల పండుగ


పెద్దూరు కురప్పల్లెలో ఊరేగుతున్న ఆవులు


టీడీపీ జండాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎద్దు


ఆవులపల్లెలో కోడిగిత్తల పరుగు

సోమల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఇరికిపెంట పంచాయతీలోని వడ్డిపల్లె, ఎర్రనాగులపల్లె, దాడెం గొల్లపల్లె, నడింపల్లె, మేటిమంద, ఎమ్మేవారిపల్లె, గంగిరెడ్డిపల్లెతోపాటు ఆవులపల్లె తదితర గ్రామాల్లో గురువారం పశువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులను సుందరంగా అలంకరించారు. సాయంత్రం కాటమరాజుల ఆలయం వద్ద పూజలు చేసి చిట్లాకుప్పల చుట్టూ గోవులను ప్రదక్షణలు చేయించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు మాజీ సర్పంచి శ్రీనివాసులు నాయుడు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మోహన్‌నాయుడు, భానుప్రకాశ్, కోటీశ్వరరావు, బోస్, పీఎం చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

●కల్లూరు: పులిచెర్ల మండలం కావేటిగారిపల్లెలో గురువారం పశువుల పండుగ అట్టహాసంగా నిర్వహించారు. కోడె గిత్తలు, ఆవుల కొమ్ములకు రంగులేసి అందంగా అలంకరించారు. పరుగుల పెడుతున్న పశువులను నిలువరించేందుకు యువకులు పోటీపడ్డారు. పశువుల పండుగను తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో గ్రామంలో మరింత పండుగ వాతావరణం నెలకొంది. కొమ్ములకు అలంకరించిన టీడీపీ జండాలతో పరుగు పందెంలో పాల్గొన్న పశువులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలో అన్నదానాలు నిర్వహించారు.

●చౌడేపల్లె: మండలంలోని చౌడేపల్లె, పెద్దూరు కురప్పల్లె, పక్షిరాజపురం, గాజులవారిపల్లె, వెంగళపల్లె, ఊటూరు, కాగతి, పాలింపల్లె, చిన్నఓబునపల్లెల్లో గురువారం పశువులను అలంకరించి పశువుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం ఏర్పాటు చేసిన చిట్లా కుప్పల వద్ద ప్రదక్షణలు చేయించారు.

ఈ పుట్టిన రోజును ఎప్పటికీ మరచిపోలేను

ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు సిటీ, జనవరి 16: ఎమ్మెల్యేగా పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందని గురజాల జగన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'నాన్న చెన్నకేశవులు నాయుడు చిరకాల కోరిక నేను ఎమ్మెల్యే కావడం. నాపై నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన సీఎం నారా చంద్రబాబు నాయుడికి పాదాభివందనాలు, నా విజయానికి సహకరించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పుట్టిన రోజు నా జీవితంలో ఎంతో ప్రత్యేకం, ఈ రోజును జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని రోజుగా చేసిన నా ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, నియోజకవర్గ ప్రజలు అందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అని ఎమ్మెల్యే ఆప్రకటనలో పేర్కొన్నారు.

గంధోత్సవం

చిత్తూరు కల్చరల్, జనవరి16 (ఆంధ్రజ్యోతి): ఎంజీఆర్ వీధిలోని అబ్దుల్ మజీద్ షమీద్ దర్గాలో గురువారం సాయంత్రం ముస్లింలు గంధోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన భక్తి సంగీత కార్యక్రమం అలరించింది.

క్యాలెండర్ ఆవిష్కరణ



చిత్తూరు సెంట్రల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ముద్రించిన 2025 వార్షిక క్యాలెండర్‌ను విజయవాడలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు వినాయకం, చెన్నకేశవులు, శ్రీకాంత్, గుణశేఖర్ పాల్గొన్నారు.

టెండర్ల ఆహ్వానం

బంగారుపాళ్యం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మొగిలిలోని కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయంలో ఏటా నిర్వహించే శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఈవో మునిరాజులు తెలిపారు. ఆలయానికి సున్నం, రంగులు వేయడంతోపాటు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 8వ తేదీవరకు విద్యుత్ అలంకరణ, పందిళ్లు, మంగళవాయిద్యాలు, పూల అలంకరణ కోసం కూడా టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటల్లోపు టెండర్‌దారులు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న భారతి

చిత్తూరు రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): డీఎంహెచ్‌వో కార్యాలయంలో లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి మాట్లాడుతూ.. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 892 మంది ఆడ శిశువులు మాత్రమే ఉన్నారని చెప్పారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలను గుర్తించి వారికి శిక్ష పడేలా చేయాలన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ సుధారాణి, అడిషనల్ డీఎంహెచ్‌వో వెంకట ప్రసాద్, నోడల్ అధికారి డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ చంద్రమ్మ, ఐసీడీఎస్ పీడీ హైమావతి పాల్గొన్నారు.

టేకుమందలో ఘనంగా దూడల పండుగ


సత్యమ్మ ఆలయం వద్ద దూడకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

బంగారుపాళ్యం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): టేకుమంద గ్రామంలో గురువారం గ్రామదేవత సత్యమ్మ ఆలయం వద్ద దూడల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద మహిళలు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతనం దూడలను అలంకరించి, పూజలు చేసి గ్రామపురవీధుల్లో ఊరేగించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులను మాజీ ఎంపీపీ సుచిత్ర జయప్రకాష్ ప్రదానం చేశారు. ఎగ్గిడి భాస్కర్, సుబ్బన్న, మల్లన్న తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

రీసర్వేను పరిశీలించిన జేసీ


శ్రీరంగంపల్లెలో రీసర్వేను పరిశీలిస్తున్న జేసీ విద్యాధరి

గుడిపాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శ్రీరంగంపల్లెలో జరుగుతున్న రీసర్వేలో జేసీ విద్యాధరి గురువారం పరిశీలించారు. అక్కడున్న రైతులతో మాట్లాడారు. కోర్టు కేసులు తప్ప మిగిలిన సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆరిమాని గంగమ్మకు ప్రత్యేక పూజలు


గంగమ్మ ఆలయంలో సీఆర్ రాజన్ తదితరులు

శ్రీరంగరాజపురం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆరిమాకుపల్లెల్లోని ఆరిమాని గంగమ్మకు గురువారం వన్నియ కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు, బాలు, వేమనాయుడు, త్యాగరాజులు నాయుడు, వెంకటరమణ, పైనేని ధనంజయులు నాయుడు, జలంధర్ నాయుడు, నాగేశ్వరరాజు, హిమాచాలపతిరెడ్డి, జనసేన నాయకుడు చందు తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన



సమావేశంలో ప్రసంగిస్తున్న భారతి

చిత్తూర్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): డీఎంహెచ్‌వో కార్యాలయంలో లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి మాట్లాడుతూ.. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 892 మంది ఆడ శిశువులు మాత్రమే ఉన్నారని చెప్పారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలను గుర్తించి వారికి శిక్ష పడేలా చేయాలన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ సుధారాణి, అడిషనల్ డీఎంహెచ్‌వో వెంకట ప్రసాద్, నోడల్ అధికారి డాక్టర్ హనుమంత రావు, డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ చంద్రమ్మ, ఐసీడీఎస్ పీడీ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

టేకుమందలో ఘనంగా దూడల పండుగ


సత్యమ్మ ఆలయం వద్ద దూడకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

బంగారుపాళ్యం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): టేకుమంద గ్రామంలో గురువారం గ్రామదేవత సత్యమ్మ ఆలయం వద్ద దూడల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద మహిళలు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతనం దూడలను అలంకరించి, పూజలు చేసి గ్రామపురవీధుల్లో ఊరేగించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులను మాజీ ఎంపీపీ సుచిత్ర జయప్రకాష్ ప్రదానం చేశారు. ఎగ్గిడి భాస్కర్, సుబ్బన్న, మల్లన్న తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

రీసర్వేను పరిశీలించిన జేసీ


శ్రీరంగంపల్లెలో రీసర్వేను పరిశీలిస్తున్న జేసీ విద్యాధరి

గుడిపాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శ్రీరంగంపల్లెలో జరుగుతున్న రీసర్వేలో జేసీ విద్యాధరి గురువారం పరిశీలించారు. అక్కడున్న రైతులతో మాట్లాడారు. కోర్టు కేసులు తప్ప మిగిలిన సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆరిమాని గంగమ్మకు ప్రత్యేక పూజలు


గంగమ్మ ఆలయంలో సీఆర్ రాజన్ తదితరులు

శ్రీరంగరాజపురం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆరిమాకుపల్లెలోని ఆరిమాని గంగమ్మకు గురువారం వన్నియ కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు, బాలు, వేమనాయుడు, త్యాగరాజులు నాయుడు, వెంకటరమణ, ఫైనేని ధనంజయులు నాయుడు, జలంధర్ నాయుడు, నాగేశ్వరరాజు, హిమాచాలపతిరెడ్డి, జనసేన నాయకుడు చందు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ఆదాయం రూ.6లక్షల 40వేలు: ఆలయానికి సంక్రాంతి పండగ ద్వారా రూ.6లక్షల 40వేల ఆదాయం వచ్చిందని ఈవో తిమ్మారెడ్డి తెలిపారు. గురువారం హుండీ లెక్కింపు జరిగిందన్నారు. సేవా టికెట్ల ద్వారా రూ.2లక్షల 21వేలు, తాత్కాలిక హుండీ ద్వారా రూ.2లక్షల 42వేలు, శాశ్వత హుండీ ద్వారా రూ.లక్ష 76వేలు వచ్చాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు హిమచలపతి రెడ్డి, ఫైనేని ధనంజయులు నాయుడు, జలంధర్ నాయుడు, అర్చకుడు వెంకటాచలపతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదమరిస్తే ఆస్పత్రికే..!

మొట్టిరెడ్డికండ్రిగ సమీపంలో ధ్వంసమైన తారు రోడ్డు



వెదురుకుప్పం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆ రోడ్డులో ఆదమరచి డ్రైవింగ్ చేస్తే ఆస్పత్రికి చేరుకోవాల్సిందేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెదురుకుప్పం నుంచి పెనుమూరుకు వెళ్లే మార్గంలో మొట్టిరెడ్డికండ్రిగ సమీపంలో తారురోడ్డు ధ్వంసమైంది. ఈ రోడ్డుపై ఉన్న గుంతలో నీరు నిలిచిన సమయంలో తెలియనివారు వస్తే ప్రమాదానికి గురవుతున్నారని స్థానికులు తెలిపారు. ఇకనైనా ఈ రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

రెవెన్యూ సదస్సుల అర్జీలను పరిష్కరించాలి

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం


సమావేశంలో మాట్లాడుతున్న ఓబుల్‌రాజు

పలమనేరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఓబుల్‌రాజు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. పలమనేరులో గురువారం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ కార్యదర్శి ఓబుల్‌రాజు మాట్లాడుతూ నెలరోజుల పాటు ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లాలో భూసమస్యలు తీవ్రంగా ఉన్నాయని.. రీసర్వే పేరుతో గత ప్రభుత్వం భూ యజమానులకు కంటిపై కునుకు లేకుండా చేసిందని.. ఇప్పుడు అదే పరిస్థితిని ఈ ప్రభుత్వం తీసుకురావడం సరికాదన్నారు. అనంతరం జిల్లా కార్యక్రమాల వివరాలను కమిటీ సభ్యులకు వివరించారు. సమావేశంలో వి.కోట, శాంతిపురం, రామకుప్పం, గంగవరం, పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి మండలాల నాయకులు బాలు, ఎల్.వెంకటేష్, జి.సుధాకర్, పాకాల సుబ్రహ్మణ్యం, ఈశ్వర్, కృష్ణారెడ్డి, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా జడ్పీ హైస్కూల్ భవనం

ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

పాలసముద్రం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వెంగళరాజుకుప్పంలోని జడ్పీ హైస్కూల్‌లో నిర్మించిన అదనపు తరగతి గదుల భవనం అసంపూర్తిగా ఉంది. వైసీపీ ప్రభుత్వం హయాంలో నాడు-నేడు పథకం కింద ఈ భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే గోడలు కట్టి.. శ్లాబ్ వేసి పనులు ఆపేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వమైనా ఈ భవనాన్ని పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


వెంగళరాజుకుప్పంలో అసంపూర్తిగా ఉన్న హైస్కూల్ భవన నిర్మాణం

ద్విచక్ర వాహనాల చోరీపై కేసు

చిత్తూరు అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నగరంలో మూడు ద్విచక్ర వాహనాల చోరీపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. కొంగారెడ్డిపల్లె, హైరోడ్డు, కట్టమంచి ప్రాంతాల్లో పార్కింగ్ చేసి ఉంచిన ద్విచక్ర వాహనాలు కనిపించడం లేదంటూ బాధితులు ఫిర్యాదు చేశారు. మొత్తం మూడు ద్విచక్ర వాహనాలు చోరీ జరిగినట్లు కేసు నమోదు చేయగా, ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

సప్పరాల ఉత్సవం

చిత్తూరు కల్చరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గిరింపేట గొడుగుమూరులో గురువారం సాయంత్రం సప్పరాల ఉత్సవాన్ని స్థానికులు వైభవంగా నిర్వహించారు. కాటమరాజు ఆలయం వద్దకు సప్పరాలు తీసుకెళ్లి, స్వామి వారికి పొంగళ్లు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం చిట్లాకుప్పను ఏర్పాటు చేసి, సప్పరాలను ఆహుతిచ్చారు. అనంతరం ఆలయం వద్ద సహపంక్తి భోజనాలు చేశారు.

మౌలిక వసతులెక్కడ?

తీవ్ర ఇబ్బంది పడుతున్న స్థానికులు

చిత్తూరు అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు కరువయ్యాయి. ఐదేళ్ల వైసీపీ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగక పోవడంతో ఆయా ప్రాంతాలు గ్రామాలను తలపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


సిద్ధార్థనగర్‌లో మురుగు కాలువ పరిస్థితి

- సత్యనారాయణపురం ఎక్స్‌టెన్షన్‌లో మట్టిరోడ్లపైనే ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇళ్ల చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల కారణంగా పాములు, విషపురుగులు ఎక్కువయ్యాయి. మరోవైపు వీధి దీపాలు సరిగా వెలగక పోవడంతో రాత్రయితే బయటకు రావాలంటే స్థానికులు భయపడుతున్నారు. మురుగు కాల్వలను నిర్మించకపోవడంతో ఇళ్ల పక్కనే చిన్నపాటి గుంతల్లో నిల్వ చేసుకుంటున్నారు. దీనివల్ల దుర్గంధంతోపాటు దోమలు ఎక్కువయ్యాయి. దోమకాటుతో పిల్లలు జ్వరాల బారిన పడుతున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే మందుబాబుల ఆగడాలు ఎక్కువయ్యాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.
- పీవీకేఎన్ డిగ్రీ కళాశాల సమీపంలోని సిద్ధార్థనగర్‌లోనూ మౌలిక వసతులు కరువయ్యాయి. కాల్వలు సక్రమంగా లేవు. పైగా మంచినీటి పైపులైను పక్కనే మురుగు ప్రవహిస్తోంది. ఎక్కడైనా పైపులైను దెబ్బతింటే.. మంచినీటిలోనే మురుగు కలిసి వస్తోందని స్థానికులు వాపోయారు. మురుగు రోడ్లపై నిలుస్తుండటంతో దోమల పెరిగిపోయాయని తెలిపారు.
- కట్టమంచి సాయిబాబా ఆలయం వీధి ఎక్స్‌టెన్షన్‌లో కాలువలు, సీసీ రోడ్లు లేవు. ఎగుడుదిగుడుగా ఉన్న మట్టి రోడ్లపైనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. మురుగు ఇళ్ల పక్కనే నిల్వ చేసుకోవాల్సి రావడంతో దోమలు పెరిగి తరచూ జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.


సత్యనారాయణపురం ఎక్స్‌టెన్షన్‌లో మట్టిరోడ్డు

ఘనంగా కొండచుట్టు ఉత్సవం

నింద్ర, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శ్రీరామపురం, కచ్చరవేడు వద్ద కొండ చుట్టు ఉత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామపురం, పటిడ వద్ద జరిగిన ఉత్సవానికి శ్రీరామపురం, వేదాంతపురం సదాశివపురం, కొప్పేడు, గ్రామాలకు చెందిన దేవతమూర్తులు విచ్చేయడం ఆనవాయితీ. కచ్చరవేడులో వీఆర్‌పాలెం, చవరంబాకం, కచ్చరవేడు, మాధవరం, చిన్నఆలపాకం, ఓరూరు గ్రామాలకు చెందిన దేవతామూర్తులు కొండచుట్టుకు విచ్చేయడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


శ్రీరామపురం నుంచి కొండచుట్టుకు ఊరేగింపుగా వెళ్తున్న శ్రీకృష్ణుడు

నెట్టేరి నుంచి శ్రీకృష్ణుని ఊరేగించారు. నింద్ర, చవరంబాకం, కచ్చరవేడు, నెట్టేరి, ఆలపాకం, కమ్మకండ్రిగ గ్రామాల వారు పాల్గొన్నారు.

ఆలపాకం, పన్నూరు సబ్‌స్టేషన్ వద్ద..


పన్నూరు నుంచి బయల్దేరిన శ్రీదేవి భూదేవి సమేత ఇష్టకామేశ్వరస్వామి

విజయపురం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ముక్కనుమ పండుగ సందర్భంగా ఆలపాకం, పన్నూరు సబ్‌స్టేషన్ వద్ద కొండచుట్టు సంబరాలు గురువారం వైభవంగా జరిగాయి. పన్నూరు సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించిన కొండుచుట్టుకు సామిరెడ్డికండ్రిగ, కళియంబాకం, అత్తూరు, పన్నూరు, మాధవరం, బూచివానత్తం, గొల్లకండ్రిగ, జగన్నాథపురం, ముత్తప్పరెడ్డికండ్రిగ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు. పన్నూరులో యువత ఆధ్వర్యంలో ఇష్టకామేశ్వరస్వామిని చంద్రప్రభ వాహనంపై, పన్నూరు-2 నుంచి శ్రీకృష్ణుడిని చంద్రప్రభ వాహనంపై ఊరేగించారు. ఆలపాకం కొండచుట్టుకు ఆలపాకం నుంచి శ్రీకృష్ణుడు, కేఆర్‌పాళెం నుంచి మహాలక్ష్మి సమేత అమ్మవారిని,

భూఆక్రమణతో రోడ్డుపైనే ఉత్సవం!

విజయపురం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆలపాకం రెవెన్యూ సర్వే నెంబరు 5/7లో 67 సెంట్ల భూమి కోందడరామస్వామి కంఠం పేరుతో అనాధీనంలో ఉంది. ఇందులో కొండచుట్టును నిర్వహించేవారు. ఈ భూమిని ఆలపాకం దళితవాడకు చెందిన వ్యక్తి ఆక్రమించి, సాగు చేయడంతో రోడ్డుపైనే ఉత్సవాన్ని నిర్వహించారు. సంబంధిత అధికారులను వివరణ కోరితే.. ఈ అంశంపై కోర్టులో వ్యాజ్యం నడుస్తోందని తెలిపారు.



రోడ్డుపై జనం, ఉత్సవర్లు

సంక్షిప్తంగా..

గంధోత్సవం

చిత్తూరు కల్చరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఎంబీఆర్ వీధిలోని అబ్దుల్ మజీద్ షమీద్ దర్గాలో గురువారం సాయంత్రం ముస్లింలు గంధోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన భక్తి సంగీత కార్యక్రమం అలరించింది.

క్యాలెండర్ ఆవిష్కరణ



చిత్తూరు సెంట్రల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ముద్రించిన 2025 వార్షిక క్యాలెండర్‌ను విజయవాడలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు వినాయకం, చెన్నకేశవులు, శ్రీకాంత్, గుణశేఖర్ పాల్గొన్నారు.

బాడీ బిల్డర్‌కు అభినందన



నగరి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన విజయపురం మండలం మాధవరంకు చెందిన బాడీబిల్డర్ తోటి వెంకటేశ్‌ను మాజీమంత్రి ఆర్కే రోజా గురువారం తన నివాసంలో అభినందించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌లో ఎంపీ బాడీబిల్డింగ్ అసోసియేషన్ నిర్వహించిన మిస్టర్ ఇండియా జాతీయ చాంపియన్‌షిప్ 60 కిలోల జూనియర్ విభాగంలో వెంకటేష్ ద్వితీయస్థానం సాధించాడు.

చెరువు వేలంలో గందరగోళం

పన్నూరు దళితవాడ సర్పంచ్ ఆరోపణ

విజయపురం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పన్నూరు చెరువు వేలంలో అధికారులు గందరగోళం సృష్టిస్తున్నారని పన్నూరు దళితవాడ సర్పంచ్ కుమార్ ఆరోపించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. చెరువు వేలం రూ.2.25 లక్షలకు పాడితే రూ.1.25 లక్షలు అంటూ లెక్కలు చూపుతున్నారని ధ్వజమెత్తారు. పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి తూట్లు పొడుస్తున్నారని, దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు.

టెండర్ల ఆహ్వానం

బంగారుపాళ్యం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మొగిలిలోని కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయంలో ఏటా నిర్వహించే శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఈవో మునిరాజులు తెలిపారు. ఆలయానికి సున్నం, రంగులు వేయడంతోపాటు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 8వ తేదీవరకు విద్యుత్ అలంకరణ, పందిళ్లు, మంగళవాయిద్యాలు, పూల అలంకరణ కోసం కూడా టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటల్లోపు టెండర్‌దారులు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

నేడు చిల్లమల్ల చేపల చెరువు వేలం: పాలేరు పంచాయతీలో ఉన్న చిల్లమల్ల చేపల చెరువుకు శుక్రవారం వేలం జరగనున్నట్లు సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఐషాజులేఖ తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరిగే వేలం పాటలో రూ.10,500 చెల్లించి ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలన్నారు. ఏడాదిపాటు చేపలు పట్టుకునేందుకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి టీడీపీ ఆర్థిక సాయం

రామకుప్పం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఉన్సిగానిపల్లె పంచాయతీ ఆనిగానూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వెంకటాచారి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, మాజీ సర్పంచులు రామ్మూర్తి, మహాదేవశంకర్ స్థానిక నేతలతో కలిసి వెంకటాచారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం పార్టీ తరఫున రూ.10 వేలు ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

వన భోజనోత్సవం


మఠంపల్లెమిట్ట వద్ద జరిగిన ఉత్సవానికి హాజరైన ఆర్యవైశ్యులు

ఐరాల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గార్గేయ నదీ తీరాన వెలసిన మఠంపల్లెమిట్ట వద్ద గురువారం ఆర్యవైశ్యులు వనభోజనోత్సవాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నామా హరినాథగుప్తా మాట్లాడుతూ ఏటా కనుమ ముగిసిన మరుసటి రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చంద్రయ్యశెట్టి, రామ్‌రాజ్‌గుప్తా, ఆర్యవైశ్య మహిళా మండలి సంఘ అధ్యక్షురాలు టి.భార్గవి, ఆర్యవైశ్య యువజన సంఘంవారు పాల్గొన్నారు.

పూతలపట్టు: మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన భోజనోత్సవం జరిగింది. కన్యకాపరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి పూజలు చేశారు. మల్లికార్జునశెట్టి, వాసు, సూరి, శేఖర్ పాల్గొన్నారు.

తెలుగు మహిళలకు చంద్రన్న కానుక


తెలుగు మహిళలకు కానుకను అందిస్తున్న చలపతి, లత

నగరి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు తెలుగు మహిళలకు చంద్రన్న కానుకగా చీర, సారె, రూ.100లను మాజీ కౌన్సిలర్ లత, టీడీపీ నేత రామానుజం చలపతి గురువారం అందించారు. చలపతి మాట్లాడుతూ.. టీడీపీ జెండా మోసే ప్రతి మహిళకూ ఏటా కానుక అందిస్తున్నానని తెలిపారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి


షౌకత్‌బాషా (ఫైల్ ఫొటో)

కల్లూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం కల్లూరు పట్టణంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... కల్లూరు పట్టణం పీలేరు రోడ్డులో కాపురం ఉంటున్న షౌకత్‌బాషా (60) బుధవారం రాత్రి బస్టాండు నుంచి తన ఇంటికి జాతీయ రహదారిపై వెళుతుండగా పీలేరు నుంచి చిత్తూరుకి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతిచెందడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ పుట్టిన రోజును ఎప్పటికీ మర్చిపోలేను

ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు సిటీ, జనవరి 16: ఎమ్మెల్యేగా పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందని గురజాల జగన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'నాన్న చెన్నకేశవులు నాయుడు చిరకాల కోరిక నేను ఎమ్మెల్యే కావడం. నాపై నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన సీఎం నారా చంద్రబాబు నాయుడికి పాదాభివందనాలు, నా విజయానికి సహకరించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పుట్టిన రోజు నా జీవితంలో ఎంతో ప్రత్యేకం, ఈ రోజును జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని రోజుగా చేసిన నా ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, నియోజకవర్గ ప్రజలు అందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అని ఎమ్మెల్యే ఆప్రకటనలో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

పుంగనూరు రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు - మదనపల్లె మార్గంలోని ఈడిగపల్లె సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడటంలో గురువారం ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలిలా.. పలమనేరు డ్రైవర్స్ కాలనీకి చెందిన బాలు(20), మురళీ(21) గంగవరానికి చెందిన భార్గవ్(21)లు కలిసి ద్విచక్రవాహనంలో హార్సిలీ హిల్స్‌కు వెళుతుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి పడ్డారు. ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. 108 వాహనంలో వీరిని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పుంగనూరు సీఐ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దళిత మహిళపై దాడి


చికిత్స పొందుతున్న చిన్నమ్మ

పుంగనూరు రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): దళిత మహిళపై దాడి చేసిన సంఘటన గురువారం పుంగనూరు మండలంలో జరిగింది. బాధితురాలి కథనం మేరకు... పుంగనూరు మండలం వనమలదిన్నె పంచాయతీ అప్పిగానిపల్లెకి చెందిన పి.రామకృష్ణ భార్య చిన్నమ్మ(65) వ్యవసాయ పొలంలోకి మేకనజామునపల్లెకు చెందిన రాజానాయుడు పశువులు వెళ్లడంతో కేకలు వేసింది. తననే దూషిస్తావా అంటూ ఆగ్రహించిన నాగరాజనాయుడు(రాజానాయుడు) కులం పేరుతో దూషించి కర్రతో కొట్టడంతో ఆమె స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యులు ఆమెను పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

సీఎం సహాయనిధి సాయం

కుప్పం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కుప్పం పట్టణం కొత్తపేటకు చెందిన రాజమ్మ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై కోలుకున్నారు. ఆమె సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోవడంతో ప్రభుత్వం రూ.8.80 లక్షలు ఆర్థికసాయం మంజూరు చేసింది. గురువారం టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, కమిటీ సభ్యుడు కన్నన్‌లు సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు.

మా భూములు చూపండి

మహారాజపురం ఆదిఆంధ్రవాడ వాసుల వేడుకోలు

విజయపురం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తమకు ఇచ్చిన డీకేటీ భూములు ఎక్కడున్నాయో చూపాలని రెవెన్యూ అధికారులను మహారాజపురం ఆది ఆంధ్రవాడవాసులు వేడుకుంటున్నారు. 2003లో సర్వే నెంబరు 1/పీలో తమకిచ్చిన డీకేటీ భూములను జాతీయ రహదారుల నిర్మాణం కోసం తవ్వేస్తున్నారని ఆరోపించారు. తమ భూములు సర్వే చేసి చూపే వరకు గ్రావెల్ క్వారీని నిలుపుదల చేయాలని కోరుతున్నారు. క్వారీలకు వెంటనే స్పందించే అధికారులు.. తమకిచ్చిన డీకేటీ పట్టాలకు ఇన్నేళ్లుగా భూములు ఎందుకు చూపలేదని ప్రశ్నిస్తున్నారు. సమస్య పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరితే గ్రావెల్‌తో తనకు సంబంధం లేదని అంటున్నారని ఆవేదనవ వ్యక్తం చేస్తున్నారు.



బతుకులు బాగుపడతాయని ఆశించాం

ప్రభుత్వం డీకేటీ పట్టాలు ఇచ్చింది. ఆ భూముల్లో సాగు చేసుకుంటే మా బతుకులు బాగుపడుతాయని ఆశించాం. కానీ అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో భూములు చూపలేదు. ఇకనైనా అధికారులు దయచూపాలి.

\- నాంచారమ్మ

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా..

ప్రభుత్వాలు మారుతున్నాయి. ఏళ్లు గడిచి పోతున్నాయి. కానీ మా బతుకుల్లో వెలుగు రాలేదు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా మాకు న్యాయం జరుగుతుందని ఎదురుచూస్తున్నాం.

\- అనురాధ

